తాతగారి చిన్నిల్లు

చేగొండి రామజోగయ్య

బామ్మగారి భర్త '' ఏర్పాటు చేసుకున్న చిన్నిల్లు'' గురించి పూర్తి వివరాలు సేకరించవలసిన 'పరిశోధన' ఇదీ...

ధనాకుల ధనపతి, డిటెక్టివ్ ధనాధన్ అని బోర్డు పెట్టుకొని తన బాబాయ్‌గారి ఖాళీ కారు షెడ్డులో అపరాధ పరిశోధనా కార్యాలయం ప్రారంభించిన మూడు నెలల తరువాత వచ్చిన మొదటి కేసు ఇది.

''ఆయ్! ఈవిడ మా బామ్మండి.. ఆయ్....ఆరోజుల్లో మీ మామ్మగారి క్లాస్‌మేటండి...ఆయ్... మెట్రిక్ పరీక్ష రాసిందండి... ఆయ్... ఫెయిల్ అయిందనుకోండి... టీవీలోలా భలే మాట్లాడతాదండి... ఆయ్... ఇంగ్లీష్ వచ్చండి... ఆయ్....'' తను కూర్చోమన కుండానే కూర్చుని చున్నీ సర్దుకుంటున్న ముద్దుగుమ్మ కేసి మురిపెంగా చూశాడు... ధనపతి అదే డిటెక్టివ్ ధనాధన్... మరీ ఎక్కువ సేపు పిల్లకేసి చూస్తుండిపోతుంటే కేసు జారిపోతుందేమోనన్న భయం కలిగి ఆ పిల్లకూడా వచ్చి ఆపసోపాలు పడుతూ సోఫాలో కూలబడిన బామ్మగారికేసి దృష్టి మరల్చాడు.

బూరుగు దూది పరుపుకు బూడిద రంగు చీర చుట్టినట్లున్న భారీ కాయం...పాపిట్లోంచి చెంపల చివర్లోంచి తొంగి చూస్తూ మెరుస్తున్న తెల్ల వెంట్రుకల కొసల్ని బట్టి మిగతా జుట్టంతా నల్లనల్లగా నిగనిగలాడుతున్నా అసలు రంగు ముగ్గు బుట్టేనని తెలిసిపోతోంది. దట్టించిన పౌడరు, భానుమతి టైపు బొట్టు, వయస్సుకు తగని విధంగా ధరించిన స్లీవ్ లెస్ లోనెక్ జాకెట్టులో ఇమడలేకపోతున్న సౌష్టవం... ముఖ్యంగా ఉదరం, నడుం చుట్టూ ఉన్న ట్రాక్టరు టైర్లు...మొత్తానికి మోడ్రన్ బామ్మే అని అంచనాకు వచ్చాడు మన డిటెక్టివ్ ధనాధన్... ఈవిడకి తనతో ఏం పనిపడిందో అని ఆశ్చర్యపోయాడు కూడా...!

అంతలోనే మళ్లీ అందుకొంది ముద్దుగుమ్మ... ''ఆయ్! నాపేరు గీతండి... మా బామ్మకు మీతో పనిపడిందండి.

మీ బామ్మపేరు...

''లంగాయమ్మ...లంగాయమ్మ..'' బామ్మగారి గొంతు ప్రతిధ్వనించింది గీతకడ్డు వస్తూ...

ఆ! ఇదేం పేరు అని విస్తుపోతున్న డిటెక్టివ్‌ని చూస్తూ కిసుక్కున నవ్వింది గీత... ''ఆయ్ బామ్మ పేరు రంగాయమ్మ అండి తనకి 'ర' పలకడం రాదండి... కానీ భలే మాట్లాడతాదండి... ఆయ్..., టీవీ సీరియల్స్ బాగా చూస్తుందండి'' ఈసారి ఆయ్ అనకుండా 'కుయ్యో' అంది బామ్మ పిక్కపాశం పెట్టినందువల్ల.

ఓకే... లంగా...సారీ రంగాయమ్మ పేరు రాసుకున్నా

మరి వయస్సు...నోట్ బుక్‌లో గిలుకుతూ అడిగేడు డిటెక్టివ్‌లానే ఫోజు



కొడుతూ...

''అలవై మూడు... సిక్స్‌టీత్రీ'' రాసుకో బాబూ వెంటనే పలికింది. మా కామాక్షి మనవడివి కదా ఫీజు ముందే మాట్లాడనక్కర్లేదని తెల్సులే అంటూ ముందరి కాళ్లకు బంధం వేసింది.

ఫీజు ప్రస్తావనతో కంగుతిన్నా. 'సరే మొదటి కేసు కదా' అని సర్దిచెప్పుకొని తర్వాతి ప్రశ్న అడిగేడు ధనాధన్ ముక్కు మీద పెన్సిల్‌తో కొట్టుకుంటూ ''సెక్స్'' అని..

ఫీమేల్ అని దర్జాగా చెప్తుదనుకున్నాడు

మెలికలు తిరిగిపోతూ... ఆ ఏదో అప్పుడప్పుడు తంటాలు పడుతుంటాంలే బాబూ... అని బామ్మ చెప్పేసరికి అర్థం కాక బిత్తరపోయాడు.

మళ్లీ కిసుక్కున నవ్వింది గీత..

ఆయన అడిగింది అది కాదే బామ్మా...

సర్లే అప్పుడప్పుడు కాదు రోజూ తంటాలు పడమని తాతగారికి చెప్పమంటావా... అనేసి మళ్లీ గిల్లుతుందేమోనని ఆవిడకి దూరంగా జరిగి అతి కష్టం మీద తెరలు తెరలుగా వస్తున్న నవ్వాపుకుని డిటెక్టివ్ కేసి సీరియస్‌గా చూస్తూ అడిగింది.

'' ఏం క్వశ్చన్ అండి అది?''

అయ్... అడక్కుండానే రాసుకోవచ్చు కదా... ఫీమేల్ అని... ఆడో మగో చూస్తుంటే తెలియడంలా... అయ్!

అంటూ గీత కసురుకున్న కాసేపటికి ధనాధన్ ట్యూబ్‌లైట్ వెలిగింది.

'వోత్తెరీ! ఈవిడ వయసు అరవైమూడు... ఆయనింకా పెద్దోడే అయ్యుంటాడు...వాళ్లింకా 'రిటైరవ్వ'లేదా?అప్పుడప్పుడు తంటాలు పడుతున్నారా?'' అని బోలెడు ఆశ్చర్యపోయేడు!!

ఇంకేమి అడిగితే ఏంతంటా వస్తుందో అనిపించి బుక్ మూసేసి....లంగాయమ్మగారూ....సారీ రంగాయమ్మగారూ... అసలు మీ సమస్య ఏమిటో చెప్పండి అన్నాడు.

ఎదురుగా ఉన్న ఖాళీ కప్పుకేసి కాసేపు అదేదో సినిమాలో డిటెక్టివ్‌లా చూస్తూండిపోయాడు ధనాధన్...

రంగాయమ్మగారు టెలీ సీరియల్లులో పాత్రధారిలా, భారంగా నిట్టూర్చి అరవవాసనతో కూడిన తెలుగు డబ్బింగులో 'ర' పలుకలేని తన భాషతో తన సమస్యను చెప్పసాగేరు... సుదీర్ఘంగా సాగదీశారు...

హూ!హూ!చెప్తా బాబూ...

నా సమస్యని...

కాదు కథని...

ఈ వయస్సులోనే ఇలా... భలేగా ఉన్నారా....

మీ మామ్మ కామాక్షి నేనూ చిన్నప్పుడు లంగా ఓణి వేసుకొని 'టింగు లంగా' అంటూ స్కూలుకి పోతుంటే 'నా సామిలంగా' చుట్టుపక్కల 'కుల్లాళ్లు' కళ్లు తిప్పుకోలేకపోయేవాళ్లు.

ఇక ఆడోళ్లు కుళ్లుకునేవాళ్లంటే నమ్ము

కాసేపు ఊపిరి తీసుకోవడానికి ఆగి మళ్లీ మొదలు పెట్టింది తన ఫ్లాష్ బ్యాక్...

అలా మేమిద్దరం టింగులంగా అంటూ జంటగా... ఇక ఓర్చుకోలేకపోయిన ధనాధన్ అరిచేడు... ఆగండి...అసలు సంగతి చెప్పండి అని

సలే...సలే... అసలు సంగతి ఎలా చెప్పను... ఎలా చెప్పాలి?

హూ! నా పచ్చని కాపులంలో ఒక తాచుపాము చేలి చిచ్చుపెట్టింది బాబూ...హూ...చిచ్చే పెట్టింది ఈ లాంగాయమ్మ కాపులంలో...హూ...

....లంగా....లంగా... అంటూ నా కొంగు పట్టుకొని తిలిగే నా తింగలి నాథుడ్ని... అదే నా నాయుడు బావని నాకు కాకుండా చేస్తోందావిధి...హూ...!

ఈ 'క్లూలాతి క్లూలమైన' విధికి బుద్ధిలేదు...

దీనికి దయలేదు....

అయ్యో 'లామా'...

అయ్యో 'లామచంద్లా'...కొంగుతో ధారాపాతంగా కారుతున్న కన్నీళ్లు తుడుచుకుంటూ... పనిలో పనిగా ముక్కు చీదుకోబోతుంటే అదిరిపడ్డాడు ధనాధన్ అనబడే ధనపతి...

పొరపాటున చీమిడి తనమీదకి వస్తుందేమో అని... అలా చేయలేదు కానీ.. చక్కని సోఫా కవరుకి ముక్కును సుతారంగా తుడుచుకోవడం చూసి కళ్లు మిటకరిస్తూ ఉండిపోయాడు.

కిటికీలోంచి ఆకాశంకేసి ఓ సారి దీర్ఘంగా చూసి ''హుమ్'' అని భారంగా నిట్టూర్చి... తన కథని... తన వ్యథని చెప్పటానికి మళ్లీ ఉపక్రమించింది రంగాయమ్మ.

గట్టిగా గాలి పీల్చుకొని కదిలిపోతున్న భారీ కాయాన్ని అదుపుచేయడానికి యత్నిస్తూ సీరియల్ భాషని కొనసాగించింది.

.... ఇంతకీ చెప్పొచ్చేదేమంటే... మలేమో...మలేమో... నీకిందాకనే తెలిసొచ్చిందికదా... మాదప్పుడప్పుడు ''తంటాలు పడే కాపులం'' అని ... కానీ బాబూ దానికీ ఈ మధ్య 'గండి' పడింది బాబూ... 'గండి' పడింది... ఒక్క మాటలో చెప్పాలంటే మా ఆయన... మా నాయుడు బావ ఈ మధ్య ఎక్కడో ''చిన్నిల్లు'' పెట్టాడు ....హూ ''చిన్నిల్లు'' పెట్టాడు...

భారంగా నిట్టూర్పుల తర్వాత నిట్టూర్పులు విడుస్తూ ఆయాస పడుతుంటే ఆవిడ మానానికి ఆవిడని వదిలేసి గీతని అడిగాడు అమాయకంగా... చిన్నిల్లు అంటే ఏమిటి గీతగారు....

కిసుక్కున నవ్వింది గీత... బామ్మ మొట్టికాయ వేయబోతుంటే తప్పించుకొంటూ చెప్పింది...

భలేవారే... 'చిన్నిల్లు' అంటే తెలియదా? ''సెకండ్ సెటప్''! ఇంకోదాన్ని తగులుకొని...

వెంటనే అందుకొంది రంగాయమ్మ... ఛ... అదేం భాషే తల్లీ... నేనే చెప్తా... ఇప్పుడు... మళ్లీ.... మంగళతోరణాల సాక్షిగా....

''ఆగండి... బాబోయ్ ఆగండి... ఓ 'కీప్'ని వేరే ఇంట్లో పెట్టి మెయిన్‌టెయిన్ చేస్తున్నాడన్న మాట పెద్దాయన.. అదన్నమాట 'చిన్నిల్లు'అంటే అర్థమైపోయింది'' ఇంచుమించుగా అరిచేడు ధనాధన్...

అయినా రంగాయమ్మగారు ఆగలేదు... ఈ మధ్యలో భర్తలో తాను కనుగొన్న మార్పుల్ని వివరించింది తన భాషలో... 'కొత్త రుచులు' చూసిన హుషారు.. అతనిలో దాచుకున్నా దాగని వైనం, ఎప్పుడూ లేనిది బయటకి వెళ్తూ చంకల్లో సెంటు కొట్టుకుంటున్న విషయం....'ల ల్ల ల్లా' అంటూ కూని రాగాలు తీసుకుంటూ రోజూ సాయంత్రం 'రంచను గా'బయటకు పోయి ఎప్పుడో తెల్లవారు జామున ఇంటికొచ్చి 'అటుతిరిగి' పడుకుంటున్న వివరం... ఈ మధ్య డబ్బు కూడా ఎక్కువ ఖర్చు పెడుతున్నట్లు అనుమానం... అన్నీ ఎక్కువ సిగ్గుపడకుండానే చెప్పే

కాస్మటిక్ దంత వైద్యం

''చూశారా! పై ఫోటోలో పళ్ళ మధ్య సందుతో ఎంత వికారంగా ఉన్నానో! అసలు నవ్వేదాన్నే కాదు! అందుకే స్మైల్ డిజైనింగ్ చేయించుకున్నా. క్రింది ఫోటోలో చూడండి ఎంత అందంగా తయారయ్యానో!! ఇప్పుడు ప్రతి చిన్న విషయానికి నోరు తెరచి పగలబడి నవ్వుతున్నా!''

స్పెషలిస్ట్ కామెంట్....

★పళ్ళ మధ్య సందులుంటే ఎవరైనా వారి వయసు కంటే ఎక్కువ వయసున్న వారిలా కనిపిస్తారు.

★ఎత్తు పళ్ళు వచ్చినట్లుగా కనిపిస్తుంది. పై పెదవి ఆకారం మారిపోయి వికారంగా కనిపిస్తుంది.

★వీరిలో ఇన్ఫీరియారిటీ ఫీలింగ్ ఉంటుందని మానసిక వైద్యులంటారు.

★పళ్ళు మధ్య సందులు మొదలవు తున్నప్పుడే గమనించి స్పెషలిస్టును కలవాలి.

★సందులు చిన్నవైనా, పెద్దవైనా సరిచేసి మీ కోసం అందమైన చిరునవ్వుని డిజైన్ చేయగల టెక్నాలజీ, స్పెషలిస్టులు మా వద్ద ఉన్నారు.

పార్థ దంతవైద్యశాల

స్మైల్ స్పెక్ట్రం కాంప్లెక్స్, టి.టి.డి. కళ్యాణ మండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్, హిమయత్ నగర్, హైదరాబాదు

ఫోన్:040-55991010, 23222200

ఆర్.టి.సి. బస్టాండ్ వెనుక, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లేఔట్, తిరుపతి

ఫోన్:0877-2250555, 2250105

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు మరియు రిటైరయిన వారి దంత చికిత్సల బిల్లులు రీఎంబర్స్‌మెంట్ చేయబడుతాయి. కేవలం గుర్తింపు ఉన్న వైద్యశాలలో చికిత్స చేసుకున్నప్పుడు!! అలా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే చికిత్స అందిస్తున్న వైద్యశాల 'పార్థ'

సింది!

కాదంటే పక్కనున్న చిన్నది అదే గీత మాత్రం కొంచెం సిగ్గుపడాల్సి వచ్చింది.

'మీరు చెప్పిన వివరాలు వింటూంటే మీ ఆయన 'చిన్నిల్లు' పెట్టాడనుకోవడానికి ప్రాథమికాధారాలు ఉన్నాయి...'' బాగా లోతుగా పరిశోధించి...

''అదేదో త్వరగా'' చెయ్ బాబూ... మా కామాక్షి మనువడివి కాబట్టి ఫీజు...

బాబోయ్... ఫీజ్ మీరెంత ఇస్తే అంత... సరేనా... అయితే మీ ఆయన ఫోటో ఇచ్చి వెళ్లండి... అని అర్థించాడు చేతులు జోడించి

''సరే...తీస్కో... మళ్లీ ఇచ్చేయాలి సుమా... ఇది మంగళతోరణాల మధ్య....

తలకొట్టుకున్నాడు డిటెక్టివ్ ధనాధన్... ఆవిడిస్తున్న పెళ్లినాటి ఫోటో చూసి... కాదండి లేటెస్టుది కావాలి అని మళ్లీ చేతులు జోడించాడు.

గీత కిసుక్కుమంది.. అంతలోనే... ఆయ్! నేను తెచ్చాను లెండి లేటెస్ట్ ఫోటో తాతగారిది... ఆయ్ అంటూ తన హ్యాండ్ బ్యాగ్‌లోంచి ఫోటో తీసిచ్చింది. తన చెయ్యి తగలకుండా జాగ్రత్త పడింది.

రంగాయమ్మగారు, గీత లేచి వెళ్లిపోతుంటే చూస్తుండిపోయాడు.. వాళ్లు కనుమరుగయ్యాక కళ్లు మూసుకొన్నాడు... తన మొదటి కేసు గురించి దీర్ఘాలోచనలో పడిపోయాడు.

ఏదో చప్పుడయి.. ఉలిక్కిపడి కళ్లు తెరిచి మళ్లీ లోపలికి వచ్చి బామ్మగారికి చూసి ఆశ్చర్యపోయాడు...

''ఏం లేదు బాబూ... నాసెల్ నెంబలి''ద్దామనివచ్చా అంటూ తన విజిటింగ్ కార్డు ఇచ్చి వచ్చినంత వేగంగా వెళ్లిపోయింది.

'అమ్మ బామ్మా...విజిటింగ్ కార్డు.. సెల్... ఇంకేం'' అనుకొన్నాడు.

వారం రోజుల తర్వాత ఓ సాయంకాలం గులాబీరంగు పంజాబీ డ్రస్సు వేసుకొని కళ్లద్దాలు పెట్టుకున్న ఓ భారీ శాల్తీ లోపలకొచ్చి సెల్‌లో సంభాషణలు కొనసాగిస్తుంటే గుర్తుపట్టలేకపోయాడు ధనాధన్.

''ఒకే... ముక్కలన్నీ బాగా వేగాయో లేదో చూడు.. చిటికెడు పసుపు, ఉప్పు చల్లు.. కాసేపుంచి మూకుడు దించేయ్... ఇందాక చెప్పానే ఆ పేస్ట్‌లో కలిపేయ్... ప్లేటులో అందంగా పెట్టు... అంతే లెడీ...కిచ్‌మిడి...లెడీ...''

రెడీ బదులు లెడీ అంటున్న వైనాన్ని బట్టి మాత్రమే ఆ వచ్చిన భారీ శాల్తీ రంగాయమ్మ అని గుర్తుపట్టేడు..

''అయ్యో లామా... నూనె మలుగుతున్నప్పుడు నీళ్లు చల్లకూడదు.. ముఖం మీద చిందుద్ది.. జాగ్రత్తా...'' ఈ సంభాషణని బట్టి రంగాయమ్మ కుకింగ్ క్లాసులను సెల్ ద్వారా నిర్వహిస్తోందని గ్రహించేడు ధనాధన్... కానీ ఆవిడ డ్రస్సు తీరు మాత్రం అర్థం కాలేదు..

''ఇదేంటి బామ్మగారూ... ఈ డ్రస్సూ... ఈ అవతారం...

కొత్త అవతారలమే బాబూ... ఇందాక ఫోన్ చేసి మా ఆయన చిన్నిల్లు కనిపెట్టేశానని చెప్పేవు కదా.. అక్కడికి తీసుకు వెళ్తానన్నావు కదా... మారు వేషం వేసుకువెళ్తే బాగుంటుందని....

ఇలా పంజాబీ డ్రస్సు వేసుకొని, పక్కపాపిడి తీసుకొని హైహీల్స్ వేసుకొని వచ్చాను.. బాగుంది కదా... బాగా చిన్నదానిలా కనపడుతున్నాను కదా... అంటూ గారాలు పోయింది రంగాయమ్మ

'మాయదారి మారువేషం! ఈవిడతో ఇలా వెళ్తే రోడ్డు మీద అందరూ తనని వింతగా చూస్తారు. ఖర్మ! తప్పదు... అని లోపలే అనుకొని పైకి మాత్రం... మారు వేషం బాగానే ఉంది కానీ... ఈ మాత్రం సరిపోదు బామ్మగారూ... ఈ బుర్కా వేసుకోండి... పైగా ఇద్దరమూ ఈ హెల్మెట్లు పెట్టుకుందాం... ఎవరూ గుర్తు పట్టలేరు.... డిటెక్టివ్‌లు అన్నీ ముందే ఆలోచించి ఉంచుతారు... ఊ.. త్వరగా బయలుదేరండి... గీతను తీసుకురాకుండా మంచి పనిచేశారు... పదండి... బుర్కా వేసుకోండి...అంటూ తొందరపెట్టేడు. తనూ హెల్మెట్ తగిలించుకుంటూ తన తెలివితేటలకు తనే మురిసిపోయేడు.

ఇష్టం లేకపోయినా బుర్కా వేసుకొని హెల్మెట్ తగిలించుకొని బయటకు వస్తుంటే మళ్లీ సెల్‌ఫోన్ మోగింది.

''ఓ... నువ్వా లతా... పదమూడు ఆవాలు... తులం జీలగల్ల.. అలస్పూన్ గసగసాలు... కొంచెం నూనె వేగాక వేయించి... ఆ... అయిందా... కొంచెం దోల్లగా వేగాక... ఇందాక మిక్సీలో లుబ్బి ఉంచావే... ఆ క్యాలెట్ ముద్ద, అల్లం పేస్టు వేసి గ్లాసుడు నీళ్లు పోసి మలగబెట్టు...'హై'లో కాదు 'లో'లో...మూడునిమిషాలు తల్వాత పొయ్యి అల్పేయి...గిన్నెలోకి వంచు... లెడీ... క్యాలెట్ కట్టు లెడీ...తిన్నాక ఎలా ఉందో ఫోన్ చేసి చెప్పు... ఉంటా'' అంటూ సెల్ ఆఫ్ చేసి ధనపతి అదే ధనాధన్ వైపు గర్వంగా చూసింది.

''అమ్మా... మీ కుకింగ్ క్లాసులకి ఓ దణ్ణం.. కాసేపు సెల్ పూర్తిగా ఆపేసి బయల్దేరండి'' అని కొంచెం గట్టిగా చెప్పేసరికి చిన్నబుచ్చుకొని సెల్ పూర్తిగా కట్టేసి బయటకు నడిచింది.

''ఏదీ మోటారు బైక్'' అని అడిగింది. హెల్మెట్ పెట్టుకోమన్నాడు కదా...మోటార్‌బైక్ మీద తీసుకువెళతాడని ఆశపడింది.

''మోటారు బైకా...పాడా...నాకే బైక్ లేదు.. ఈ రెండు హెల్మెట్లు అద్దెకు తెచ్చినవే... ఇవి పెట్టుకొని వెళ్తే మనల్నెవరూ గుర్తుపట్టరని...'' తన తెలివి తేటలకు తానే మురిసిపోయాడు ధనాధన్ మరోసారి...

నడిచి వెళ్లాలని అర్థమై నిరుత్సాహపడిపోయింది బామ్మగారు.

ఎన్నో సందులు గొందులు తిప్పి ఒక పాత పెంకుటింటి వెనక్కితీసుకెళ్లాడు... హెల్మెట్లు పెట్టుకొని నడిచి వెళుతున్న వీరిని దార్లో వింతగా చూస్తున్నా లెక్కచేయలేదు.

''ఇదే ఇల్లు...రోజూ ఈ ఇంటికే వస్తున్నాడు మీ ఆయన'' అని గుసగుసగా చెప్పాడు. హెల్మెట్ ఉన్నందువలన స్పష్టంగా వినపడలేదు రంగాయమ్మకి... ఏం కాదులే నా వెనుకే రమ్మన్నట్లు సైగ చేశాడు. దొడ్డి గుమ్మాన్ని నెమ్మదిగా తోశాడు. కిర్రుమంటూ తెరుచుకొంది... ఇద్దరూ లోపలకి వెళ్లారు... వరండాలోంచి హాలులోకి వెళ్లారు. చిమ్మచీకటిలో తడుముకుంటూ...హాల్లో మాత్రం కొంచెం వెలుతురు ఉంది. లోపల గదిలో మెల్లగా మాటలు, గుసగుసలు వినపడ్డాయి!

'రెడ్ హ్యాండెడ్'గా పట్టేసుకొందామని డిటెక్టివ్ ధనాధన్ చేసిన సైగను హెల్మెట్‌తో ఉన్న తలను ఊపుతూ ఆమోదించింది రంగాయమ్మ.

'మాయలోడు... ఈ గదిలో కులుకుతున్నాడా? అదెవత్తో మాయలాడితో...' అని పళ్లు కొరుక్కుంది. ఇక కోపం ఆగలేదు.. ఆవేశంతో గది తలుపులు ఫెడేలుమని తన్నింది. గడిపెట్టకపోవడంతో తలుపులు ధబేలున తెరుచుకున్నాయి. ఆ ఊపుకి ముందుకు పడబోయింది...'అమ్మో...' అంటూ బాధగా అరిచింది... 'లామా...లామా...' అని రామచంద్రుడిని తలుచుకొని వెంటనే లేవలేకపోయినా కళ్లు చిట్లించుకొని చూసింది. గదిలో వెలుతురు బాగానే ఉంది. గదంతా కలయజూసింది. మళ్లీ మళ్లీ చూసింది.

మంచం మీద కులుకుతున్న ఆడా మగద్వయం కనపడలేదు అనుకొన్నట్లుగా... హెల్మెట్ తొలగించి చూసింది. ఓ మూలన బిత్తర చూపులు చూస్తున్న నలుగురిని చూసింది. వారిలో మధ్యన ఉన్నది తన మగడే...నాయుడు బావ! మిగిలిన ముగ్గురూ మగవాళ్లే... తనకు పరిచితులే... ఆయన స్నేహితులు... నేల మీద చిందరవందరగా పేకముక్కలు... డబ్బులు... సగం నిండిన గ్లాసులు... మాంసం పకోడి ప్లేట్లు!

ఆ నలుగురు రంగాయమ్మ మగడితో సహా 'లామ... లామ' అన్నప్పుడే పోల్చుకోగలిగారు. కానీ ఎందుకొచ్చిందో... కూడా ఉన్నదెవరో అర్థం కాక కంగారు పడసాగేరు...

పేకముక్కలు, మాంసం ముక్కల ప్లేటు చూసిన వెంటనే రంగాయమ్మకు విషయమంతా తేటతెల్లమై పోయింది. తన మగడు నాయుడు బావ, రోజూ రహస్యంగా వచ్చి ఇక్కడ చేస్తున్నది కేవలం చతుర్ముఖ పారాయణమే... అంటే పేకాట మాత్రమేనని... చిన్నిల్లు పెట్టలేదని అర్థమైపోయింది.

''అయ్యో లామచంద్లా. నా బావని ఎంత అపార్థం చేసుకున్నాను...'' అని పైకే అనేసి కళ్లొత్తుకుంది. అప్పుడు పక్కకి చూసింది. కానీ డిటెక్టివ్ ధనాధన్ కనపడలేదు. ఎప్పుడో జారుకున్నాడు. అతనికి నాయుడుగారు చిన్నిల్లు పెట్టలేదని ఇదంతా పేకాటరాయుడి తంటాలు మాత్రమేనని అర్థమైపోయింది మరి!!

★

'మాయలోడు... ఈ గదిలో కులుకుతున్నాడా? అదెవత్తో మాయలాడితో...' అని పళ్లు కొరుక్కుంది. ఇక కోపం ఆగలేదు.. ఆవేశంతో గది తలుపులు ఫెడేలుమని తన్నింది. గడిపెట్టకపోవడంతో తలుపులు ధబేలున తెరుచుకున్నాయి. ఆ ఊపుకి ముందుకు పడబోయింది...'అమ్మో...' అంటూ బాధగా అరిచింది... 'లామా...లామా...' అని రామచంద్రుడిని తలుచుకొని వెంటనే లేవలేకపోయినా కళ్లు చిట్లించుకొని చూసింది. గదిలో వెలుతురు బాగానే ఉంది. గదంతా కలయజూసింది. మళ్లీ మళ్లీ చూసింది.